అమలాపురం డిఎస్పిగా అంబికా ప్రసాద్

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం డిఎస్పిగా అంబికా ప్రసాద్ ను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. అమలాపురం డిఎస్పి గా బాధ్యతలు చేపట్టాల్సిన టిఎస్ఆర్కె.ప్రసాద్ ను రామచంద్రపురం డిఎస్పి గాను, అక్కడ డిఎస్పిగా నియమితులైయిన అంబికా ప్రసాద్ ను అమలాపురం డిఎస్పిగాను తుది సమయంలో మార్పులు చేశారు. ప్రస్తుతం అమలాపురం డిఎస్పి మాధవ రెడ్డిని బందరు బదిలీ చేసిన విషయం తెలిసిందే.

అంబికా ప్రసాద్,డిఎస్పి

రైతులకు అండగా ప్రభుత్వం

- మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా
- పలు గ్రామాల్లో పర్యటన

ప్రజాశక్తి-అమలాపురం/ ఉప్పలగుప్తం

అకాల వర్షాలకు కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శనివారం ఉప్పలగుప్తం మండల పరిధిలోని ఉప్పలగుప్తం, కటారి వారి పేట గొల్లవిల్లి, ముమ్మిడివరం మండలం పరిధిలోని ముమ్మిడివరం, తదితర గ్రామాల్లో మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్వివి. వసంత రాయుడు లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం రాశుల స్థితిగతులను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసిన, మొలక వచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందనిజిల్లాలో 1470 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని రైతులకు సూచించారు. ఇటీవల అకాల వర్షాలు, ఈ నెల 7న మోచా తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై ధాన్యం రాశులను వెంటనే క్షేత్ర స్థాయి సిబ్బంది సహకారంతో రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు ముమ్మరం చేయాలని సూచించారు. రైతులు ఆదుర్దాలం క్షమించి ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవసరమైన గోనె సంచులు, హమాలీ కూలీలు, ధాన్యం మిల్లులకు తరలింపుకు అవస రమైన రవాణా సదుపాయాలు కల్పిస్తుందని భరోసాను ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో అకాల వర్షాలు మూలంగా తడిసిన రంగు మారిన ధాన్యం

ధాన్యం ట్రాక్టర్లను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి, చిత్రంలో కలెక్టర్

మొలకలు వచ్చి ముక్కలు అవుతున్నప్పటికీ ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా రైస్ మిల్లర్లకు సూచించామనిస్పష్టం చేశారు. ప్రతి రైతు సూర్యుళ్లు చేసే కళ్లాలలో ఉన్న ధాన్యాన్ని మొత్తం తరలించే ప్రక్రియను క్షేత్ర స్థాయి సిబ్బంది సహకారంతో చేపట్టి ధాన్యాన్ని సురక్షితంగా మిల్లులకు చేర్చాలని సూచించారు. ఈ సంద ర్భంగా ఆయన కౌలుదారు రైతులతో కనీస మద్దతు ధర ఎంత మేరకు లభిస్తుందా అని ఆరా తీసి రైతులు ధాన్యాన్ని తడవకుండా కాపాడు కోవడంతో పాటు వెంటనే రైస్ మిల్లు తరలించాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా నిలుస్తుందని ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదన్నారు. కటారి వారి పేట గ్రామం నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపేవిశ్వరూప్ ధాన్యాన్ని తరలిస్తున్న ట్రాక్టర్లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప్పలగుప్తం తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ముమ్మిడివరం తహశీల్దార్ వై. రాంబాబు, ఎంపిడిఒ పి.శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్, ఉప్పలగుప్తం జెడ్పిటిసి గెద్దం సంపదరావు, డాక్టర్ వైఎస్ఆర్ హార్టీ కల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తిన ధాన్యాన్ని మండపేట తరలించాలి

కాట్రేనికోన ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పొలాలలో ఎక్కడికి ఎక్కడ తడిసిపోయిన మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే మండపేట తరలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని చెట్లపాలెం గ్రామంలోని మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. తుఫాన్ హెచ్చరికలు జారీ కావడంతో మొలకెత్తిన ధాన్యాన్ని ముందుగా మండపేట రైస్ మిల్ కి పంపించాల్సిందిగా ఆదేశించినారు. మండలంలో 24 మెట్రిక్ టన్నుల మొలకెత్తిన ధాన్యం పంపించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ వివివి.సత్యనారాయణ, ఎంపిడిఒ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రాశుల పరిశీలన

మండపేట రైతులు నష్టం లేకుండా ప్రతి ధాన్యపు గింజ కొనుగోలుకు చర్యలు చేపడుతున్నామని రామచంద్రపురం ఆర్డిఒ సింధు అన్నారు. శనివారం మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పంట పొలాలు, రైస్ మిల్లులు ధాన్యంరాశులను ఆమె పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల నుంచి వాతావరణం అనుకూలించిన నేపథ్యంలో ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుని విక్రయించుకోవాలన్నారు. తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఉండేందుకు ముందుగా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు.కొనుగోలు సంబంధిత వివరాలను రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట వ్యవసాయ అధికారి ఏసుబాబు తదితరులు ఉన్నారు.

ఆలమూరు ఇటీవల కురిసిన అకాల వర్షాలు కారణంగా రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయిస్తామని తహశీల్దార్ బి.శివ్ అన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో అగ్రికల్చర్ ఎఒ లక్ష్మీ రాజుతో కలిసి పర్యటిస్తూ పొలం గట్లపై ఉన్న తడిచి మొలకెత్తిన ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు.

వసంత్కుమార్ మరణం తీరని లోటు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా ఉద్యమ నేత, కెవిపిఎస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి, పల్లిపాలెం వసంత్ కుమార్ మరణం తీరని లోటని రైతు సంఘం నాయకులు అయితాబత్తుల వెంకటేశ్వరరావు అన్నారు. వసంత్ కుమార్ తండ్రి పల్లిపాలెం బాల్బిన, ఇతర కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత్కుమార్ ప్రజా సంఘాల్లో అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. వసంత్కుమార్ కూలీ పోరాటాల్లో చురుకుగా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వసంత్కుమార్ చిత్రపటం వద్ద నాయకుల నివాళి

పంచాయతీ కార్మికునిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కొత్తపేట మండలం అవిడి పంచాయతీ కార్మికునిగా పనిచేస్తున్న దువ్వా ప్రవీణ్ పై సర్పంచ్ రెడ్డి చంటి, అతని కుమారుడు సుభాష్ దాడి అమానుషమని కుల వివక్ష వ్యతిరేకపోరాట సంఘం, సిఐటియు, ఎయుడిబిఎస్ సంఘాల నాయకులు అన్నారు. అవిడి గ్రామపంచాయతీ కార్మికునిగా పనిచేస్తున్న దువ్వ చంద్రశేఖర్ అనారోగ్యం కారణంగా అతని స్థానంలో పనిచేస్తున్న అతని కుమారుడు దువ్వా ప్రవీణ్ జీతాలు 8 నెలల నుంచి రావడం లేదని కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతోందన్నారు. దువ్వా చంద్రశేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని కెవిపిఎస్, సిఐటియు, ఎయుడిబిఎస్ సంఘాల ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఈ పరిస్థితి అవిడి పంచాయతీలో మాత్రమే కాదు ఇంచుమించు అన్ని పంచాయతీలలో ఇదే విధంగా కుల వివక్ష చూపుతూ కార్మికులపై దాడులు జరుగు తున్నాయన్నారు. కార్యక్రమంలో వసచర్ల విజయ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు ఎలమంచిలి బాల రాజు, సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్, కాశీ రాం బాబు, బుంగ కుమారు, పలివెల రాంబాబు, దొమ్మేటి రాఘవులు, పలివెల శ్రీనివాసరావు, బొమ్మి శ్రీనివాసరావు, బొమ్మి నాగమణి, నిమ్మకాయల శ్రీను పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పలువురికి కంటి వైద్య సేవలు

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి పంచాయతీలో శనివారం అవ్వ – తాత, కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహించారు. సుమారు 100 మందికిపైగా చుట్టు పక్క గ్రామస్తులు ఈ సేవలను వినియోగించుకున్నారు. నగరం పిహెచ్సి నుంచి డాక్టర్ స్వర్ణ లత, బి.ఇందిర ఎంఎల్హెచ్పి జనరల్ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. కంటి పరీక్షలను హాస్పిటల్ నిర్వహించి ఉచిత మందులు, అవసరం ఉన్న వారికి కళ్ల అద్దాలు అందజేశారు. మరిన్ని వైద్య సేవలు అవసరమయిన వారికి రాజోలు గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి, కార్యదర్శి పి.ఎస్.వి.రాజు, హెల్త్ అసిస్టెంట్ కొమ్ముల సూర్యనారాయణ, ఎంపిహెచ్ఒ ఇందిర, ఎఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

మంత్రి వేణుగోపాలకృష్ణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దీనికోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన శనివారం కె. గంగవరం మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం గురించి ఆందోళన అవసరం లేదన్నారు. ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వివరించారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన వివరించారు. అనం తరం వివిధ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, జెడ్పిటిసి సభ్యురాలు వరలక్ష్మి, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దూడల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్ లు అధికారులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ అధికారి బబిత

తెల్లదోమ నివారణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు గ్రామంలో ఉద్యాన వన శాఖ అధికారి యం.బబిత అధ్యక్షతన కొబ్బరిని ఆశించే రూగోస్(తెల్లదోమ) నివారణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ కొబ్బరిలో నష్టం కల్గిస్తున్న రూగోస్ నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని సూచించారు. తెల్ల దోమ వలన కొబ్బరి పంటకి అపార నష్టం వాటిల్లుతుందన్నారు. దీనికి రైతులు పసుపు రంగు అట్టలు అమర్చుట, ఐసేరియా శిలీంధ్రం పిచికారీ, బదనికలు వంటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు ఐసేరియా శిలీంధ్ర టాల్క్ ఫార్ములేషన్ పౌడరును 5గ్రాములు, లీటర్ నీటిలో కలిపి హై జెట్ స్ప్రేయర్ తో కొబ్బరి ముక్కలోకి, ఆకులపై పిచికారీ చేసి చూపించారు. దీనివల్ల తెల్ల దోమను అదుపులో ఉంచవచ్చని తెలిపారు. దీనిని అంబాజీపేట పరిశోధన స్థానంలో అబివృద్ధి చేస్తున్నారని అవసరమైన రైతులు ఆర్బికె లో నమోదు చేసుకుంటే రైతులకు సెప్టెంబరు, అక్టోబరు నెలలో అందిస్తామన్నారు. ఆ సమయం లో వీటిని పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు రాజేశ్, రైతులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

టెన్త్లో 73 శాతం ఉత్తీర్ణత

- డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ డిఇఒ కమలకుమారి

ప్రజాశక్తి- అమలాపురం

రాష్ట్రవ్యాప్తంగా టెన్త్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదల చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో టెన్త్పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు 73.48 శాతం ఉత్తీర్ణత సాధించారని డిఇఒ కమలకుమారి తెలిపారు. ఆమె విలేకరలతో మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పోలిస్తే తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల కంటే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం అధికం. జిల్లా లో మొత్తం 18,936 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా13915 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఇందులో బాలురు 9534 పరీక్షలు రాయగా 6592 మంది, బాలికలు 9402 పరీక్షలు రాయగా 7323 మంది ఉత్తీర్ణులయ్యారు.

కామనగరువులోని ఆదిత్య స్కూల్ టెన్త్ ఫలితాల్లో100 శాతం ఉత్తీర్ణత సాధించింది. అమలాపురం రూరల్ మండలంలో కె.ప్రణతి శ్రీహర్షిణి 588 మార్కులు సాధించారు. 112 మంది పరీక్షకు హాజరుకాగా 43మంది 540 మార్కులు పైగా సాధించారు. 78 మంది 500 పైన మార్కులు సాధించారు. విద్యార్థులను చైర్మన్ శేషారెడ్డి, డైరెక్టర్ శ్రీమతి శశి రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపల్ చలపతి రావు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ రామ ప్రసాద్ అభినందించారు. అమలాపురానికి చెందిన మహాదశ నాగేశ్వరరావు కుమార్తె మధుప్రియ పదవ తరగతి పరీక్షలో 594 మార్కులు సాధించింది. శశి వేలువెన్ను స్కూల్ పాఠశాలలో చదువుతోంది. పట్టణంలో సర్ సివి రామన్ కళాశాల విద్యార్థిని మధుపాక దీప్తి మాధురి 590 మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన పి.గన్నవరం విద్యార్థులు

మామిడికుదురు(పి.గన్నవరం) పి.గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ మేరకు పాఠశాలలో పదవ తరగతి చదివిన 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం డిఎస్పి ప్రసాద్ తెలిపారు. వీరి సుంకర ఐశ్వర్య 582, కేత జయశ్రీ 572, కొక్కిరి సిరి 565, సాధనాల ప్రణీత్ నాయుడు 565, 24 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు వచ్చాయన్నాయరు. విజేతలను పాఠశాల ప్రాంగణంలో పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అభినందించి మిఠాయి తినిపించారు. కార్యక్రమంలో పాఠశాల మానిటరింగ్ కమిటీ చైర్మన్ గూటం శ్రీనివాసరావు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భీమాల వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబాజీపేట మండలంలో..

అంబాజీపేట టెన్త్ పరీక్షల్లో అంబాజీపేట మండల పరిధిలో 9 హైస్కూల్స్, నాలుగు ప్రయివేటు స్కూల్స్ నుంచి 541 మంది పరీక్షలు రాయిగా 372 మంది పాసై 68.76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ జెవి.కనకదుర్గ శనివారం తెలిపారు. అంబాజీపేట హైస్కూల్కి చెందిన రావి రామ గోపాల నాగ ఆదిత్య తేజ 572 మార్కులు, కర్రా స్వర్ణ గీత 570, ముక్కామల హైస్కూల్ కి చెందిన జి.పూర్ణ చాందిని 556, మాచవరం లక్ష్మీ భారతి కాన్వెంట్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ రత్నంరాజు, జెడ్పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి , సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, హెచ్ఎంలు బి.హనుమంతరావు, ఎంఎస్ఆర్.మూర్తి అభినందించారు.

మామిడికుదురు మండలంలో..

మామిడికుదురు టెన్త్ ఫలితాల్లో మామిడికుదురు మండలంలో గల 12 ప్రభుత్వ జెడ్పి ఉన్నత పాఠశాలల, 5 ప్రయివేటు విద్యాసంస్థల నుండి72.03 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఇఒ కె. హెలీనా శనివారం తెలిపారు. 826 మంది పరీక్షలకు హాజరు కాగా 595 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లోని అత్యధికంగా 564 మార్కులతో మొగలికుదురు జెడ్పిహెచ్ పాఠశాలకు చెందిన పి.వైష్ణవి 564, సిహెచ్. నాగ వసంతలు 564 మార్కులు, అదే పాఠశాలకు చెందిన గుబ్బల అఖిల 556, సిహెచ్ఎస్.లక్ష్మీదుర్గ 556, ఎంటిపి. వినయ హర్షిత 556 (ఈదారాడ జెడ్పిహెచ్ పాఠశాల) మార్కులు సాధించారు. నగరం సాయి దీప్తి స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. విజేతలను ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు, ఎంఇఒలు అభినందించారు.

సాయి దీప్తి స్కూల్లో నూరు శాతం ఉత్తీర్ణత

నగరం సాయి దీప్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చైర్మన్ డివివి.సత్యనారాయణశనివారం తెలిపారు. పాఠశాల కు చెందిన మల్లాడి అంజలిదేవి 585, మామిడికుదురు దీప్తి ఉన్నత పాఠశాల విద్యార్థి నల్లా హరికచంద్ర 580 మార్కులు సాధించారు.

'పది'లో శ్రీ చైతన్య సత్తా

మండపేట మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తాచాటారని ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఉయ్యూరి సంజయ్ 593 మార్కులు, 592, 591, 590 అత్యుత్తమ మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఎల్సి తోట త్రిమూర్తులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్, ప్రైమరీ ఇన్ఛార్జి ఉమా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండపేట పోలీస్ స్టేషన్ చెంతనే ఉన్న ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కెవిఎం సరోజినీదేవి తెలిపారు. పి కనకదుర్గ 582, బిపిఎస్.ఇందు మహి 578, కె.ఐశ్వర్యాంబిక 569 మార్కులు సాధించారన్నారు. టెన్త్ ఫలితాల్లో మండపేట విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటింది. ఓ ప్రయివేటు స్కూల్లో చదువుతున్న శ్రావణి 597 మార్కులు సాధించింది.

ఆత్రేయపురం మండలంలో..

ఆత్రేయపురం ర్యాలి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని కాసారపు హేమలత 550 మార్కులు, పువ్వల జోత్స్న శ్రీదేవి 545, వాసంశెట్టి పూజ 540 మార్కులు సాధించారు. 631 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 392 మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను జెడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంఇఒ పివి.ప్రసాదరావు తదితరులు అభినందించారు.

ఐ.పోలవరం మండలంలో ..

ఐ.పోలవరం మండలంలో టెన్త్ ఫలితాల్లో 89శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. మండలం నుండి 696మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యారు.621మంది విద్యార్దులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. కొమరగిరి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని బీర వీర వెంకట బాల శ్రీ రమ్య ప్రియ 578, ఐ.పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి తేజశ్వని 574, పి.వెంకట రమ్య శశి 573 మార్కులు సాధించారన్నారు. వీరిని ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు తదితరులు అభినందించారు.

'వివేకానంద' విజయభేరి

రాజోలుటెన్త్ ఫలితాల్లో మలికిపురం మండలం లోని విశ్వేశ్వరాయపురం లో గల వివేకానంద ఆంగ్ల మధ్యమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.17మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా వారంతా ఉత్తీర్ణులై నూరుశాతం ఫలితాలు సాధించారు. పిండి రూపావని శ్రీదుర్గ 600కి 570 మార్కులు, యమ్. రేణుకా రత్న మాధవి 561 మార్కులు సాధించారు. యన్.నిహారిక545, కె.భార్గవ శ్రీరామ్ 543, కె.జ్ఞాన ఐశ్వర్య 517, కె.ప్రజ్ఞా షారూన్ 514, కె.రూప మణి శ్రీ 510మార్కులు సాధించారు. పాఠశాల కరెస్పాండెంట్ పివివి.వర ప్రసాద్ విజేతలను, ఉపాధ్యాయులను అభినంధించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో మలికిపురం మండలం భాష్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థిని మద్దూరు సంగీత 584 మార్కులు సాధించింది.

విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న పి.గన్నవం ఎంఎల్ఎ చిట్టిబాబు

రావులపాలెం మండలంలో..

రావులపాలెం. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రావులపాలెం మండలం 56.29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్ఛార్జి ఎంఇఒ ఎం.సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రావులపాలెం మండలంలో గల తొమ్మిది జిల్లా పరిషత్ హై స్కూల్ ల నుంచి 700 మంది విద్యార్థులు హాజరుకాగా 394 మంది ఉత్తీర్ణులైనట్లు ఆయన వెల్లడించారు. 80.31 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను రావులపాలెం ఎంపిపి కర్రి లక్ష్మి వెంకట నాగదేవి వీరెడ్డి, జెడ్పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి.రాజేంద్రప్రసాద్, ఇన్ఛారిర్జ్ ఎంఇఒ సుబ్బరాజు లు అభినందించారు.

కాట్రేనికోన మండలంలో..

కాట్రేనికోన టెన్త్ పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 51 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రైవేటు పాఠశాలలో 70 శాతం ఉత్తీర్ణత నమోద యినట్లు ఎంఇఒ బొజ్జ రమణ శ్రీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 533 మంది పరీక్షకు హాజరు కాగా 266 మంది, ప్రయివేటు పాఠశాల నుండి 53 మంది పరీక్షలకు హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

కొత్తపేట మండలంలో ..

కొత్తపేట టెన్త్ పరీక్షలో మండలంలో 901 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 659 మంది విద్యార్థులు ఉత్తీర్మీత సాధించినట్లు ఎంఇఒ ఎం.హరిప్రసాద్ తెలిపారు మండలం . ఉత్తీర్ణత 73 శాతం సాధించారు కొత్తపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నెల్లి జయశ్యామ్ 561, కొత్తపేట జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ఎస్.గీతిక 559, చప్పిడివారి పాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్.జ్యోతి స్వరూప్ 559 మార్కులు సాధించారు. ప్రైవేట్ పాఠశాలలో మండలంలో బాష్యం విద్యార్థులు అక్కరెడ్డి దిక్ష సాత్వి586, ప్రజ్ఞా స్కూల్కు చెందిన నక్కా సారిక 583 మార్కులు సాధించారు. వీరిని ఎంపిపి మార్గాన గంగాధర్ రావు, జెడ్పిటిసి సభ్యుడు గూడపాటి రమాదేవి అభినందించారు.

ఆలమూరు మండలంలో..

ఆలమూరు టెన్త్ ఫలితాల్లో ప్రకారం ప్రభుత్వ పాఠశాలలలో మొత్తం 627 విద్యార్థులకు గాను 268 మంది బాలురు 359 బాలికలు పరీక్షలకు హాజరవ్వగా, 105 మంది బాలురు ఉత్తీర్ణత చెంది 39.18 శాతంతోనూ, 235 మంది బాలికలు 54.23 శాతంతో ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ పాఠశాలలలో 61.55 శాతం మొత్తం ఉత్తీర్ణత నమోదయిందని ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ తెలిపారు. ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి ఆలమూరు సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వెత్సా శ్రీ సమీక్ష 589 మార్కులు, కొత్తూరు శ్రీ విద్య పబ్లిక్ స్కూల్ విద్యార్థి సిహెచ్.సాత్విక 583, శ్రీ సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి ఎస్.శ్రీ పవన్ కృష్ణ 578 మార్కులు సాధించారు.

ఉప్పలగుప్తం మండలంలో..

ఉప్పలగుప్తం టెన్త్ పరీక్షా ఫలితాల్లో మండలంలో 56.7 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఇఒ కె.కిరణ్ బాబు తెలిపారు.మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలకు చెందిన 598 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 339 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

జూన్ 2 నుంచి సప్లిమెంటరీ

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

అడ్వాన్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వుంటాయని విద్యా శాఖ అధికారి తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈ పరీక్షలకు హాజరు కావాలని అనుకునే అభ్యర్థులు రీకౌంటింగ్, రీ-వేరిఫికేషన్ ఫలితాలు కొరకు వేచిచూడకుండా ఈనెల 17వ తేదీ లోపుగా ఆలస్య రుసుము లేకుండా, 22వ తేదీ వరకు ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. మరో నాలుగు రోజుల్లో మార్కుల మెమోలు అధికారిక వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని అన్నారు. నిర్ణీత సమయానికి ఆయా పాఠశాలలకు మార్కుల సర్టిఫికెట్లు పంపబడతాయని అన్నారు.

స్వామి వారికి అందజేసిన సురుచి స్వీట్లు

సత్యదేవునికి సురుచి మిఠాయిల అందజేత

ప్రజాశక్తి-మండపేట

అన్నవరం సత్యదేవుని కల్యాణ మహోత్సవానికి తాపేశ్వరం సురుచి ఫుడ్స్ కంతను అందజేసింది. శనివారం అన్నవరం దేవస్థానం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన ఘనాపాఠిలు కంతను తీసుకువెళ్లారు.. శనివారం సాయంత్రం జరిగే స్వామి పుష్పయాగంలో కంతను స్వామికి సమర్పిస్తారు. అనంతరం ఆదివారం యాత్రి కులకు ప్రసాదంగా పంపిణీ చేస్తారని, నాలు గేళ్లుగా సురుచి ఫుడ్స్ 8 రకాల మిఠా యిలతో కూడిన కంతను అందజేస్తుందని సురుచి పిఆర్ఒ వర్మ తెలిపారు.

చెత్తను జెసిబితో చదునుచేస్తున్న దృశ్యం

చెత్త చదునుకు చర్యలు

ప్రజాశక్తి వార్తపై అధికారుల స్పందన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక కంపోస్టు యార్డులో జెసిబి సాయంతో చెత్తను చదును చేసేందుకు మున్సిపల్ అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. కంపోస్ట్ యార్డులో చెత్త పేరుకుపోవడంతో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ చేయడానికి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ దృష్టికి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి సమస్యను తీసు కు వెళ్లారు. స్పందించిన అధికారులు చెత్త చదు నుకు చర్యలు చేపట్టారు. దీంతో కార్మి కులు, సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ మార్గం ఆదర్శనీయం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

అంబేద్కర్ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. పెదగాడవిల్లి పంచాయతీ వల్లాయి చెరువులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన శనివారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి విశ్వరూప్ పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పినిపే విశ్వరూప్, సర్పంచ్ జి.వెంకట మహాలక్ష్మి, జెడ్పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు, దళిత నాయకులు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

నేరాలు ఘోరాలు

బైకు అదుపు తప్పి ఇద్దరు మృతి

ప్రజాశక్తి -కరప

కరప మండలం పెనుగుదురు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆవును ఢీకొట్టిన సంఘటనలో అక్కడక్కడ మృతి చెందినట్టు కరప పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన పిచ్చేటి రమేష్ (22), షేక్ సుల్తాన్ సాహెబ్ (21)సంలు కలిసి శుక్రవారం అర్ధరాత్రివ రాత్రి కాకినాడ వైపు నుండి పెనుగుదురు వైపు మోటారు సైకిల్ పై వస్తుండగా నడకుదురు గ్రామంలో గురజానపల్లి సెంటర్ వద్దకు రాత్రి 12.15 గంటలకు వచ్చేసరికి, అక్కడ రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఆవు అకస్మాత్తుగా రోడ్డు మీదకు పరిగెత్తుకుని రావడంతో రమేష్, సుల్తాన్ సాహెబ్‌లు మోటార్ సైకిల్‌తో సహా ఆవును ఢీకొని కింద పడడంతో వారి తలకు బలమైన గాయాలు కావడంతో వాళ్ళ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై మతుడి రమేష్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం

ప్రజాశక్తి -కరప

నడకుదురు గ్రామం రహదారిపై బస్సు ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. నడకుదురు గ్రామానికి చెందిన రాచపల్లి నాగేశ్వరరావు (45) శుక్రవారం రాత్రి ఇంటిదగ్గర భోజనం చేసి కాకినాడ సినిమా చూడడానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా అర్ధరాత్రి సుమారు 12:30 గంటలకు నడకుదురులో శ్రీమణికంఠ ఎంటర్ప్రైజెస్ దగ్గర రోడ్డు దాటుతుండగా రామచంద్రపురం వైపు నుంచి కాకినాడ వెళుతున్న ఆర్‌టిసి గరుడ బస్సు వచ్చి నాగేశ్వరరావును ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో నాగేశ్వర రావుకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని అక్క యండమూరి మణి ఇచ్చిన ఫిర్యాదుపై కరప ఎస్ఐ ఎన్.రామకష్ణ కేసు నమోదు చేశారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధి సామర్లకోట రహదారిలోని ప్రసన్నాంజనేయ నగర్ సమీప పొలాల్లో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 35 నుండి 40 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు.ఎస్ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మండపేటలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు మండపేట టోల్గేట్ వద్ద శనివారం స్వాధీనం చేసుకున్నారు. పిడిఎస్ బియ్యం రవాణా జరుగుతుందని ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు టోల్గేట్ వద్దకు చేరుకుని వాహనాల తనిఖీలు చేపట్టారు. గుడివాడ పట్టణంలోని రెండు ప్రాంతాల నుంచి లారీలో 350 బస్తాలలో 17.5 టన్నుల బియ్యాన్ని కాకినాడకు తరలిస్తుండగా విజిలెన్స్ అధికారులు మండపేటలో స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట జిల్లా బరాయమాన్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఎండీ.జమాలుద్దీన్, లారీ ఓనర్ ఐతే శ్రీకాంత్ లపై పట్టణ పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎంఎస్ఓ సుబ్బరాజు తెలిపారు. వీటి విలువ రూ.22లక్షల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో డిఎస్‌పి ముత్యాల నాయుడు, ఇన్స్పెక్టర్ రమేష్, తహశీల్దార్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సీతానగరం

అప్పులు తీర్చలేక శనివారం బొబ్బిల్లంకలో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకర్ల త్రిమూర్తులు చిన రామాలయం దగ్గర నివసిస్తూ ఉండేవారు. హైదరాబాదులో రెండు రెస్టారెంట్లను నడుపుతున్నాడు. రెస్టారెంట్ నడపడానికి ఫోన్ యాప్ ద్వారా లోను పొందడమే కాకుండా తన ఫ్రెండ్స్ దగ్గర కూడా అప్పులు తీసుకున్నాడు. ఫోన్ యాప్ కి డబ్బులు కట్టి, ఫ్రెండ్స్ కు డబ్బులు కట్టలేని పరిస్థితుల్లో హైదరాబాదు నుంచి వస్తు విజయవాడలో ఆగి గడ్డి మందు తెచ్చుకున్నాడు. తన స్వగ్రామమైన బొబ్బిలంకలో పురుగుమందును కూల్ డ్రింక్ లో కలుపుకుని తాగాడని స్థానికులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతనిని రాజహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం త్రిమూర్తులు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

నరసింహమూర్తి చిత్రపటం వద్ద నాయకుల నివాళి

నరసింహమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి -అయినవిల్లి

తొత్తరమూడి గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కుడిపూడి రాఘవమ్మ భర్త కుడిపూడి నరసింహమూర్తి (డబల్ ఎంఎమాస్టారు) 6 వ వర్ధంతిని ఆయన స్వగృహంలో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఎం కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొని నరసింహమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నరసింహమూర్తి పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.శంకర్ కుమార్, కుడిపూడి రాఘవమ్మ, సుందర్, నరసింహా, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అధికారులతో మాట్లాడుతున్న భీమ్ నగర్ వాసులు

శ్మశానవాటిక స్థలంలో చేపల మార్కెట్ నిర్మాణం..

అడ్డుకున్న భీమ్ నగర్ గ్రామస్తులు

ప్రజాశక్తి - యానాం

యానాం - కనకాలపేట బైపాస్ రహదారి ముఖద్వారాన్ని ఆనుకుని ఉన్న భీమన్నగర్ దళితుల శ్మశానవాటిక స్థలంలో చేపలమార్కెట్ షెడ్డులు వేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలియడంతో శనివారం భీమ్‌నగర్ దళితులు ఆ ప్రాంతానికి చేరుకుని అధికారులతో వాగ్వాదానికి దిగి అడ్డుకున్నారు. ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, పువ్వల వీరభద్రస్వామి శ్మశాన వాటిక వద్దకు వచ్చి అక్కడ స్థలాన్ని పరిశీలించారు. దశాబ్దాలుగా రెవెన్యూ రికార్డులలో సైతం స్పష్టంగా పేర్కొన్న భీమ్ నగర్ హిందూ శ్మశానవాటికలో అన్ని దళిత గ్రామాలకు చెందిన వారు అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారని వారు తెలిపారు. రూ.5కోట్లతో యానాం పట్టణంలో ఇందిరా గాంధీ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారని కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులు అక్కడే చేపలవ్యాపారాలను చేసుకుంటున్నార న్నారు. అక్కడ వదిలేసి తిరిగి మార్కెటుక్ దళితుల శ్మశాన వాటి కను కేటాయించాలని కోరడం సరికాదని స్పష్టం చేశారు. శ్మశానవాటికను ఆక్రమిస్తే ఎస్‌సి, ఎస్‌టి జాతీయ కమిషన్‌కు పిర్యాదు చేస్తామని, తీవ్రస్థాయిలో అందోళన చేస్తామని వారు హెచ్చరించారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

అధికారులు, దళితవాడ ప్రజలకు వాగ్వాదం

దళితవాడ మీదుగా మురుగునీరు మళ్లించొద్దు...

డ్రెయిన్ నిర్మాణాన్ని అడ్డుకుని దళితుల ఆందోళన

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో ఎప్పటి నుంచో యధావిధిగా వెళుతున్న డ్రెయినేజీను మళ్లించి కొత్తగా శనివారం దళితువాడాలపై మురుగు నీరుని వెళ్లేందుకు డ్రైనేజ్ నిర్మాణానికి అధికారులు, పంచాయతీ సిబ్బంది రోడ్డును తవ్వి నిర్మాణ పనులు చేపట్టగా దళితు వాడ ప్రజలు శనివారం నిర్మాణాన్ని అడ్డుకున్నారు. గతంలో మాదిరిగా పాత డ్రెయినేజిలో మురుగునీరు వెళ్లాలంటూ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ యధావిధిగా దళిత వాడలపై మురుగనీరు నెట్టేందుకే గ్రామ వైసిపి నాయకులు, పంచాయతీ అధికారులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని అధికారులకు తెలిపారు. దీంతో కొద్ది సేపు అధికారులతో, వైసిపి నాయకులతో దళితులు వాగ్వా దానికి దిగారు. ఎంపిటిసి మద్దిపాటి రామకష్ణకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోకుండా ఈ విధంగా పోలీసులు, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారి జి.సుబ్బలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులను అడ్డం పెట్టుకొని నిర్మాణం చేయడం తగదని స్పష్టం చేశారు. తక్షణమే దీన్ని అరికట్టకపోతే ఆందోళనకు దిగుతామని దళితవాడ ప్రజలు హెచ్చరించారు. అయితే అధికారులు వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు సర్ది చెప్పడంతో ఆందోళన సద్దుమణిగింది.

కష్టం... నష్టం

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా రైతాంగాన్ని అకాల వర్షాలు నట్టేట ముంచేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రబీ సీజన్ ముగిసిన విషయం విదితమే. ప్రతి ఏటా ఏప్రిల్ మొదటి వారం నుంచే కొనుగోలు ప్రారంభించటం ఆనవాయితీ. ఈ ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం ఓవైపు, ప్రకృతి వైపరీత్యం మరో వైపు రైతులను నిండా ముంచేశాయి. జిల్లాలో 60శాతం పంటలు కోతలు పూర్తి కాగా మరో 40 శాతం కోతలు జరగాల్సి ఉంది. గత వారం రోజులుగా వర్షాలు కురవటంతో ఉమ్మడి జిల్లాలో ధాన్యం ఎక్కడికక్కడే తడిచి పోయింది. ఈ పరిస్థితులల రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుంది. తడిచిన ధాన్యం తరలింపునకు త్వరిత గతిన చర్యలు చేపట్టినా కొనుగోలులో నిర్దిష్టత కొరవడింది. దీంతో తేమ శాతం, తాలు పేరుతో కటింగ్ పేరు చెప్పి అదనంగా కొలవటం ప్రారంభించారు. రైతులు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులలో చిత్తశుద్ధి కొరవడిందనే ఆవేదన వ్యక్తమవుతోంది. రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని తిరిగి జవాబివ్వటం అధికార యంత్రాంగం వైఫల్యాన్ని దర్పణం పడుతోంది. మొత్తం మీద బస్తాకు రూ.700 లేదా రూ.800లకు మించి లేకపో వటం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. ఎకరా సాగుకు అక్షరాలా రూ.30,000 వెచ్చించారు. 40 బస్తాలు దిగుబడి వచ్చిది. ధాన్యం తడిచిందనే సాకుతో కటింగ్‌లు విధించటంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితులు లేవని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను ఆదుకోవాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే ప్రభుత్వం ఏ మేరకు తన చిత్తశుద్ధితో వ్యవహరించి రైతులను ఆచరణలో తెలియజేయాల్సిన బాధ్యత ఉంది.

● పొలిటికల్ హీట్

తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతల్లో ఒకటైన ఆదిరెడ్డి కుటుంబంపై వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మాజీ ఎంఎల్ సి ఆదిరెడ్డి అప్పారావు, తెదేపా నాయకులు ఆదిరెడ్డి వాసులను గత ఆదివారం సిఐడి పోలీసులు అదుపులోకి తీసుకోవటం అనంతరం సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించిన విషయం విధితమే. ఆ కుటుంబానికి చెందిన జగజ్జననీ ఫైనాన్స్ సంస్థలో జరిగిన అక్రమ ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ నెలాఖరులో జిల్లా కేంద్రంగా తెదేపా ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించనున్న విషయం విధతమే. ఈ నేపధ్యంలో ఏర్పాట్లు ప్రక్రియ జరుగుతోంది. ఈ ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరిస్తున్నారని, అదే విధంగా ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలలో వైసిపికి వ్యతిరేకంగా ఆదిరెడ్డి భవాని ఓటేశారనే కారణంతో ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడిందని టిడిపి నేతలు చెబుతున్నారు. మరో వైపు తేదేపా అధినేత జిల్లాలో మూడు రోజులు పర్యటించారు. ఈ పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అన్నదాతలను ఆదుకోవాలంటూ ఇక్కడి నుంచే చంద్రబాబు రాష్ట్ర వ్యాప్త పోరుకు ప్రణాళిక రూపొందించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ నేపధ్యంలో ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది.

● ఘనంగా కార్మిక దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వామపక్ష పార్టీల నాయకులు ఆ కార్యక్రమాలు నాయకత్వం వహించి జిల్లాలో కార్మిక శక్తిని మరో సారి చాటారు. జిల్లా కేంద్రాల్లో ప్రధాన వీధులను ఎర్రతోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. జిల్లా కేంద్రాలలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలు, బహిరంగ సభలకు పెద్ద ఎత్తున శ్రామికులు హాజరై తమ ఐక్యతను చాటారు. బహిరంగ సభలలో జరిపి మేడే ప్రత్యేకతను గుర్తు చేసుకోవటంతో పాటు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రజా పోరాటాల ఆవశ్యకతను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలు మరింత ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. అన్ని రంగాల ప్రజలూ పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

● అధికార పార్టీలో కలవరం

జిల్లాలోని అదికార పార్టీలో అంతర్మదనం మొదలైందనే అభిప్రాయం ఆ పార్టీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతోంది. గత ఆదివారం ఉద్యోగ సంఘాలలో ఒకటైన ఎపిజిఇఎ రాజమహేంద్రవరంలో సమావేశమైన ప్రత్యక్ష కార్యచరణ ప్రకటించిన విషయం విధితమే. ప్రభుత్వానికి ఉద్యోగులు వ్యతిరేకంగా ఉన్నారనే అభిప్రాయం ముఖ్య నేతలు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎస్ రాజారావును ప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేసింది. దీనిలో రాజకీయ కోణం ఉందని ప్రతిపక్షాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. తెదేపే అధ్యక్షులు చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైతీలుగా ఉన్న మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డివాసులను కలిసిన విషయం విధితమే. చంద్రబాబుకు ములాఖత్ కల్పించినందుకే బదిలీ చేశారనే వదంతులు విన్పిస్తున్నాయి. మరో వైపు చంద్రబాబు అన్నదాతల కోసం రాష్ట్ర వ్యాప్త పోరును ప్రకటించారు. ఇంకో వైపు ఈ నెలలో మహానాడు జరగనుంది. ప్రతిపక్ష పార్టీ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున్న ప్రజలు హాజరు కావటంతో అదికార పార్టీలో కలవరం మొదలైంది.

మరో టౌన్ షిప్ కానున్న కొమరగిరి లే-అవుట్

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా అభివద్ధి చెందుతున్న కొమరగిరి లేఔట్ రానున్న రోజుల్లో మరో టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందబోతోందని అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు. హౌసింగ్‌డే లో భాగంగా శనివారం ఆయన గృహ నిర్మాణ, విద్యుత్,గ్రామీణ నీటి సరఫరా అధికారులతో కలిసి కొమరగిరి లేఔట్ సందర్శించారు. ప్రైవేట్ సంస్థ నిర్వహణలోని బ్రిక్ ఇండస్ట్రీని, లేఅవుట్ వద్ద విద్యుత్ శాఖ ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్‌ను, సబ్ స్టేషన్ నిర్మాణాలను పర్యవేక్షించారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వేగంగా ముందుకు వచ్చి ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఏ డి సి నాగ నరసింహారావు సూచించారు. ఆయన వెంట హౌసింగ్ డిఇ కే సత్యనారాయణ రెడ్డి, విద్యుత్, గ్రామీణనీటి సరఫరా విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

కమనీయం శ్రీ పుష్పయాగం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వావి వార్షిక కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా ఆఖరి రోజైన మంగళవారం స్వామి, అమ్మవార్ల శ్రీపుష్పయోగ మహెూత్సవ జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాత్రి 8 గంటలకు రత్నగిరిపై వార్షిక నిత్యకళ్యాణ వెదికపై జరిగే పుష్పయోగ కార్యక్రమానికి పళ్లు, తీపిపదార్థాలు, పువ్వులు ఏర్పాటు చేయగా, ఆలయ ఇఒ ఎస్ ఆజాద్, చైర్మన్ ఐ.వి రోహిత్ లు పట్టువస్త్రాలు సమర్పించారు. పెండ్లి పెద్దలైన సీతారాముల సమక్షంలో వధూవరులైన స్వామి, అమ్మవార్లకు బ్రహ్మముడులు వేసి, ఊంజల్ సేవ చేశారు. శేషపాన్పుపై పవళిస్తున్న స్వామివారిని అమ్మవారు సేవిస్తున్నట్లుగా అలంకరించగా వారికి అనేక రకాల పండ్లు, తీపి పదార్థాలు నివేదనగా పెట్టారు. కార్యక్రమంలో ఎసి రమేష్ బాబు, ఇన్‌చార్జ్ పిఆర్‌ఒ రమణ, అధికారులు, యాత్రికులు పాల్గొన్నారు.

శ్రీ పుష్ప యాగ మహెూత్సవంలో ఇఒ ఆజాద్, చైర్మన్ రోహిత్‌లు

పులి సంచారంపై వదంతులు

గ్రామస్తుల భయాందోళన : పులి కాదంటున్న అధికారులు

ప్రజాశక్తి - గండేపల్లి

ఏడాది క్రిందట పెద్ద పులి సంచారంతో హడలిపోయిన కాకినాడ జిల్లా ప్రజలకు ఇప్పుడు మరో అజ్ఞాత జంతువు సంచారంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గండేపల్లి మండలం... మల్లేపల్లి, ఎస్.టి.రాజాపురం గ్రామంలో ఒక లేగదూడ దారుణంగా మరణించింది. దీంతో పాటుగా మరి కొన్ని పశువులపై ఆ జంతువు దాడిచేసిన గాయాలు ఉన్నాయి. అయితే ఆ జంతువు పాద ముద్రలను గుర్తించిన గ్రామస్తులు అవి చిరుతపులివిగా అనుమానిస్తున్నారు. దీంతో తమ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తోందని భయంతో రైతులు తమ పొలాల్లోకి వెళ్లటం మానేశారు. మరోవైపు అటవీశాఖ అధికారులు కూడా ఆ అజ్ఞాత జంతువు సంచరించిన ప్రాంతాల్లో పర్యటించారు. దాని పాదముద్రగలను సేకరించి ల్యాబ్‌కి పంపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువులను ఇంటి వద్దే కట్టుకోవాలని హెచ్చరించారు. కాగా అటవీశాఖ అధికారులు మాత్రం ఇది పులి కాదు వేరే జంతువు అని తెలియజేస్తున్నారు. పులి అయితే జంతువు మెడ మీద ముందుగా దాడి చేస్తుందని, మృతి చెందిన లేగ దూడ వీపుపై ఎటాక్ చేసి పేగులు లాగిందని తెలిపారు. ఏదేమైనా ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.

పాదముద్రలు, చనిపోయిన దూడను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - యంత్రాంగం

బాధిత కుటుంబాలకు పలువురు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇవి..

ఆలమూరు పేదరికంతో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతూ సరైన వైద్యం చేయించుకోలేని స్థితిలో జీవనం సాగిస్తున్న మండల కేంద్రానికి చెందిన గండేటి దుర్గకు కోపనాతి శ్రీనివాసరావు(కెఎస్ఆర్), ఆయన మిత్రమండలి కలసి మొత్తం రూ.42,800 శనివారం అందజేశారు. కెఎస్ఆర్ మాట్లాడుతూ ముఖ్యంగా అమెరికాలో ఉన్న మిత్రుడు చేకూరు శ్రీనివాస్ తో పాటుగా స్థానిక మిత్రులు కొమ్మిశెట్టి శ్రీను, నార్కేడిమిల్లి వెంకన్నబాబు భాధితురాలకి సాయం చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు.

అయినవిల్లి పేద కళాకారుని కుమార్తె వివాహానికి అబ్బిరెడ్డి ఫౌండేషన్ శనివారం ఆర్థిక సాయం అందజేసింది. తొత్తరమూడి గ్రామానికి చెందిన గరగల నృత్యం చేసి కుటుంబాన్ని పోషించే పేద కళాకారుడు చింతా యేసు అర్జున ఫిట్స్ వ్యాధితో అనారోగ్యానికి గురయ్యాడు. ఈ కారణంగా.ఆయన నాలుగవ కుమార్తె వివాహ ఖర్చుల కోసం ఆర్థిక సహాయమె మాజీ డిసిసిబి డైరెక్టర్ అంకం వీర్రాజు అభ్యర్థన మేరకు అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ఛైర్మన్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపునాడు అధ్యక్షులు అబ్బిరెడ్డి సురేష్ స్పందించారు. వివాహ ఖర్చులకు శనివారం తొత్తరమూడి వీవర్స్ కమ్యూనిటీ హాల్లో ఆ పేద కుటుంబానికి రూ.10వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో తొత్తరమూడి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పడవల హేమనాగసుందరరావు, పడవల తులసీరావు, ఎకె.స్వామి, పడవల పార్థివ నాగరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పడవల వీరభద్రుడు, పుల్లేటికుర్తి ఏసు, బళ్ళ లోకేష్ కుమార్, పేరిశెట్టి చిన్న పాల్గొన్నారు.

ఆలమూరులో బాధితురాలికి నగదు అందిస్తున్న దృశ్యం

తొత్తరమూడిలో చెక్కు అందిస్తున్న అబ్బిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు

న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- రామచంద్రపురం

మండల లీగల్ సర్వీసెస్ అధారిటీ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. కేశవానంద భారతి కేసు తీర్పు వచ్చి శనివారానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ న్యాయ అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీ మోహన వెంకటరమణ, కార్యదర్శి వాడరేవు సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు పి.సత్య నారాయణ, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్ల పద్వీ రామయ్య, మాజీ ఎజిపి కాలు కురచ వీర వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తదితరులు

రూరల్ ఎంఎల్ఎ అనుచరులే దొంగ పట్టాల సృష్టికర్తలు

వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అనుచరులైన కోరాడ దుర్గాప్రసాద్, ప్రగడ (కరాటి) రాము, ఆకుల సత్తిబాబులు కలిసి కాకినాడ రూరల్ మండలంలోని చిన్న స్వామి నగర్లో నకిలీ ఇళ్ల పట్టాలను సృష్టించి సుమారు మూడు కోట్ల రూపాయలను పేదల నుంచి దోచుకున్నారని ఆరోపిస్తూ వీరిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఇళ్ల పట్టాల అక్రమ వ్యవహారంలో వీరిపై చర్యలు తీసుకోవాలని సుమారు రెండు నెలల క్రితం ముందే తాము వెళ్లి రూరల్ ఎంఎల్ఎ కన్నబాబుకు తెలియజేసినా తాత్సారం చేశారని, అందువల్ల ఈ వ్యవహారంలో కన్నబాబు పాత్ర ఉందని వారు ఆరో పించారు. శనివారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో కాకినాడ రూరల్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, కొండా వినాయక్‌లు ఈ వ్యవహారంపై విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వారు మాట్లాడుతూ 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో చిన్న స్వామి నగర్లో సుమారు 63 ఇళ్ల స్థలాల పట్టాలను ఎంఎల్ఎ కన్నబాబు అనుచరులైన వారు 93 పట్టాలుగా రూరల్ తహశీల్దార్ ఇచ్చినట్లుగా సంతకాన్ని ఫోర్జరీ చేసి సృష్టించారన్నారు. ఈ విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా రూరల్ తహశీల్దార్ నుండి సమాచారం సేకరించగా తాను ఎటువంటి ఇళ్ల పట్టాలను ఇవ్వలేదని సమాధానం ఇచ్చినట్లు వారు చెప్పారు. స్థానికంగా తహశీల్దార్ ఇచ్చినట్లుగా పట్టాలు సృష్టించిన దుర్గాప్రసాద్, రాము, సత్తిబాబులపై కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కాకినాడ అర్బన్ తహ శీల్దార్ పేరిట వేరే పట్టాలు సష్టించి ఇళ్ళ నిర్మాణంకి సంబంధించి రుణాలను కూడా దుర్గాప్రసాద్, రాము, సత్తిబాబులు దోచుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులకు, ఇతర శాఖల అధికారు లకు ఫిర్యాదు చేస్తామని దాసు, వినాయక్లు చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు గొల్లకోట బాబ్జి, పామర్తి కోటి, వి జ్యోతి పాల్గొన్నారు.

కిమ్స్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ విజయవంతం

ప్రజాశక్తి-అమలాపురం

విపత్తు నిర్వహణ సంసిద్ధతా కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీస్, అగ్నిమాపక విభాగాల సహకారంతో కిమ్స్ హాస్పిటల్ "డిసాస్టర్ మానేజ్మెంట్ మాక్ డ్రిల్" విజయవంతంగా నిర్వహించి నట్లు సిఇఒ డాక్టర్ బాలాజీ తెలిపారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ ద్వారా నిజంగా విపత్తు వచ్చినపుడు తక్కువ సమయంలో ఎక్కువ మంది ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడి తగిన చికిత్స అందించగలమని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుబ్బారావు తెలిపారు. రూరల్ ఎస్.ఐ. పరదేశి మాట్లాడుతూ ఇటువంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలు చాలా అవసరమన్నాయరు. కిమ్స్ వైద్యులు డాక్టర్ శరణ్య డాక్టర్ రాజీవ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ మాక్ డ్రిల్ విజయవంతమైనందుకు కార్యక్రమంలో పాల్గొన్నవారిని కిమ్స్ చైర్మన్ కెవివి.సత్యనారా యణ రాజు, ఎండి. రవికిరణ్ వర్మ అభినందించారు.

మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలోని పాత ఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీని మండల అభివృద్ధి డి.రాంబాబు శనివారం పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పనులను లబ్ధిదారులు, గహ నిర్మాణ శాఖ అధికారు లను అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. లబ్ధిదారులు త్వరిత గతిన ఇల్లు నిర్మించు కునే విధంగా వారికి వాలంటీర్లు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ శంకర్, విద్యుత్ శాఖ జి.సోమేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పి.గోవర్ధనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పూర్తిచేయాలి

ప్రజాశక్తి-మండపేట

కేశవరంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ త్వరితగతన నిర్మాణ పనులు పూర్తి చేసి భవనాలను వినియోగం తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు అన్నందేవుల కృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

చాగల్లు మండలం, దారవరం గ్రామం, డి.నెం.2-61/ఎ, కాపురస్తురాలు, గున్నాడ అచ్చుమ్మ, భర్త: చిన శ్రీను అను నాయొక్క పాస్‌పోర్టు నెం.ఎల్4040351 ది.14.04.2023న నా యొక్క స్వగ్రామంలో అనగా దారవరంలో ఇల్లుమారుతుండగా నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

గున్నాడ అచ్చుమ్మ, భర్త: చిన శ్రీను

ఫోన్: 7671871979

ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, గుండెపూడి గ్రామానికి చెందిన రుద్రరాజు మల్లపురాజు, S/o. సీతారామరాజు ది. 10-01-23 తేదీన గుండెపూడి నుండి అల్లవరం ఎస్‌బిఐ బ్యాంక్‌కు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు గుడ్డివాని చింత నుండి గుండెపూడి రోడ్డు మార్గ మధ్యలో నాకు చెందిన ఒరిజినల్ దస్తావేజు రి.సర్వే నెంబర్ 659/7సి పడిపోయినది. ఎవరికైనా దొరికినట్లయితే క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: రుద్రరాజు మల్లపురాజు
గుండెపూడి గ్రామం, అల్లవరం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఫోన్ నెంబర్: 96184 86313

పురపాలక సంఘ కార్యాలయము, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 70(4)/2023/ఇ1 తేది.05-05-2023

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో పురపాలక సంఘ సాధారణ నిధులతో మొత్తము రూ. 4.20 లక్షల అంచనా విలువ గల (1) పనిని చేయుటకు టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు: http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.05-05-2023న సాయంత్రం గంll 4.30 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.22-05-2023న సాయంత్రం గంll 4.30 వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.22-05-2023న సాయంత్రం గంll 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.22-05-2023న సాయంత్రం గంll 6.00 నుండి

సం/- బి.శ్రీకాంత్
కమిషనరు, కొవ్వూరు పురపాలక సంఘము

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కషి చేయాలని మంత్రి విశ్వరూప్ అన్నారు. ఇంజరం పంచాయతీ అరటికాయలంకలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, ఎంఎల్‌సి పండుల రవీంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE 3rd ADDL. DISTRICT JUDGE : KAKINADA

A.S. No. 100 of 2020

Between :
PEDDIREDDI ADISWARI ...Appellant
and
1) TADI SRINIVASA REDDY
2) JAKKAMSETTI SRI PHANI ...Respondents

To,
R1 : Tadi Srinivasa Reddy
S/o. Satyanarayana Reddy
Hindu, 40 Yrs., Business
D.No. 2-57-4/1, Degala Venkayya Street
Opp. Santhinagar Park
Santhinagar, Kakinada.
R2 : Jakkamsetti Sri Phani,
D/o. Nageswara Rao, 37 Yrs.
Block No. 62, GF 08,
Rajeev Gruhakalpa
Dairy Farm Center, Kakinada.

In the above matter the petitioner filed this petition against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **20-06-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA

O.S. No. 1047 of 2022

Between :
CANARA BANK,
Nagamallithota, Kakinada
rep. by its Authorized Attorney ...Plaintiff
and
REDDY RAMA SURYA CHANDRA ...Defendant

To,
Reddy Rama Surya Chandra
S/o. Reddy Venkata Subba Rao
D.No. 32-2-5B, Jonnada Vari Street,
Cinema Road, Kakinada.

In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **14-06-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397